క్లుప్తంగా

బాధ్యతతో విధులు నిర్వర్తించండి



మాట్లాడుతున్న డీఎస్పీ కంజాక్షన్

హిందూపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికల్లో బాధ్యతతో విధులు నిర్వర్తించాలని హిందూపురం డీఎస్పీ కంజాక్షన్, పుట్టపర్తి దిశ డీఎస్పీ ఏ. శ్రీనివాసులు సిబ్బందిని ఆదేశించారు. శనివారం పట్టణంలోని కేవీఆర్ ఫంక్షన్ హాల్లో స్థానిక పోలీసులు, మహిళా పోలీసులకు ఎన్నికల్లో పాటించాల్సిన విధి, విదానాలను తెలియజేశారు. ఈ నెల 18 నుంచి ప్రధాన ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుందని, అప్పటి నుంచి ఎన్నికలు ముగిసే వరకు పోలీసుల విధులు, పోలింగ్ సమయంలో ఎలా మెలగా, ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు ఎవరికి సమాచారం ఇవ్వాలి, తక్షణ చర్యలు ఏమి చేయాలో వివరించారు. కార్యక్రమంలో సీఐలు వి. శ్రీనివాసులు, రియాజ్ అహమ్మద్, వై. శ్రీనివాసులు, ఈరన్న, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ జర్నలిస్ట్ మృతి



కె.శివానంద(ఫైల్)

అమరాపురం: దేవగానపల్లి గ్రామానికి చెందిన మాజీ జర్నలిస్ట్ కె.శివానంద (52) అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో అనంతపురం ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో అక్కడే మృతి చెందాడు. ఈయన 15 ఏళ్లుగా ప్రజాశక్తి దిన పత్రికలో మండల జర్నలిస్టుగా పని చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు, జర్నలిస్టులు సిద్దేశ్వర, మల్లికార్జున, శివాచారి, హనుమంతరాయ, తిప్పేస్వామి గ్రామానికి వెళ్లి శివానంద మృతదేహం పై పుష్ప గుచ్ఛాలుంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు.

యువత క్రీడల్లో రాణించాలి



విన్నర్స్, రన్నర్‌కు బహుమతులు అందిస్తున్న నాయకులు

లేపాక్షి: యువత క్రీడల్లో రాణించాలని వైస్ ఎంపీపీ అంజినరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు బషీర్, సచివాలయ కన్వీనర్ నిస్సార్ పేర్కొన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని కరణం రమామణి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమానందన్ సౌజన్యంతో ముస్లిం యువకులకు క్రికెట్ టోర్నీ నిర్వహించారు. శనివారం సాయంత్రం టోర్నీ ముగిసింది. ఈసందర్భంగా వారు విన్నర్స్, రన్నర్స్‌కు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రమానందన్ సేవలు అభినందనీయమన్నారు. ఏటా రంజాన్ పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున క్రీడా పోటీలను నిర్వహిస్తామని క్రీడాకారులకు హామి ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు అన్సార్, సుదర్శన్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, ఆఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ఇంటర్ ప్రవేశపరీక్ష



పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

గుడిబండ: మండల కేంద్రంలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బాలికల జూనియర్ కళాశాలలో ప్రవేశ పరీక్షలు శనివారం సజావుగా జరిగాయి. మొత్తం 199 మందికిగాను 172 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ కె జ్యోతి తెలిపారు.

కంటి వైద్యశిబిరం



కంటిపరీక్షలు నిర్వహిస్తున దాక్టర్ స్పందన

హిందూపురం: పాండురంగనగర్‌లోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో శనివారం హిందూపురం ట్రినిటీ సర్వీసెస్ ఆర్గనైజేషన్, బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ స్పందన 450 మంది పరీక్షలు చేసి 140 మంది ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు ట్రినిటీ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ కుమార్ రాజా, సెక్రటరీ కె ఉషారాణి తెలిపారు. మార్చిలో ఆపరేషన్లు చేయించుకున్న వారికి కళ్లజోడు పంపిణీ చేశారు. శిబిరంలో లయన్స్‌క్లబ్ సభ్యులు లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, గంగాధర్ గుప్తా, శంకర్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మంచి జరగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

- మంత్రి, పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్



నార్శింపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్ తదితరులు



మంత్రిని గజమాలతో సన్మానిస్తున్న ప్రజలు

గోరంట్ల: అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి, వైఎస్సార్‌సీపీ పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ పిలుపునిచ్చారు. శనివారం ఆమె బూడిదగడ్డపల్లి, నార్శింపల్లి, ఎర్రబల్లి, చింతలపల్లి, బాలన్నగారిపల్లి, కాలేకుంటపల్లి, గుత్తివారిపల్లి, బూదిలి, బూదిలితాండ, గొల్లపల్లి, చిన్నరప్పల్లి, గంగాదేవపల్లి, రామన్నపల్లి, పాపిరెడ్డిపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నవరత్నాలతోపాటు అనేక పథకాలు అమలు చేశారన్నారు. గ్రామ,వార్డు, సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేశారన్నారు. కుల,మత, పార్టీలకతీతంగా పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వాస్పత్రుల రూపురేఖలే మార్చేశారన్నారు.

పైసా లంచం లేకుండా పథకాలు..

గతంలో ప్రభుత్వ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీలకు కప్పం కట్టాల్సిన పరిస్థితులుండేవని మంత్రి గుర్తు చేశారు. ప్రస్తుతం పైసా లంచం లేకుండా అర్హత ఉంటే ఇంటి వద్దే పథకాలు అందుతున్నాయన్నారు. చంద్రబాబు 2014లో 600లకు పైగా హామీలిచ్చి ప్రజలను మోసగించారన్నారు. జగనన్న ఎన్నికల హామీలను 99.95 శాతం అమలు చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు ఎన్నికల్లో అబద్ధపు హామీలిచ్చి గట్టెందుకు యత్నిస్తాడని ప్రజలు వాటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పాలేజయరాంనాయక్, పార్టీ మండలకన్వీనర్ లక్ష్మీనరసప్ప, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నేత చరణ్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, ఏడీసీసీ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఫకృద్దీన్‌సాహెబ్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ బాషా, జిల్లా స్టీరింగ్ కమిటీ మాజీ సభ్యుడు గంపల వెంకటరమణారెడ్డి, మండల ముఖ్యనాయకులు శివారెడ్డి, రాఘురామిరెడ్డి, నాగభూషణరెడ్డి, నాగేనాయక్, రాజారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, అనంతరాజు

రొళ్ల: గిడ్డబొమ్మనహళ్లికి చెందిన హనుమంతరాయప్ప(62) శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, మడకశిర అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు శనివారం గ్రామానికి చేరుకుని హనుమంతరాయప్ప మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మడకశిర అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు రూ.10 వేలు, హలికుంట సర్పంచ్ కరియమ్మ తనయుడు రవికుమార్ రూ.20 వేలు మృతుడి భార్య భూతమ్మకు ఆర్థిక సాయం చేశారు. వైఎస్సార్‌సీపీ తరఫున బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

బలవంతంగా టీడీపీ కండువా కప్పారు



సర్పంచ్ సంధ్యను పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్సార్‌సీపీ నేత వేణురెడ్డి



వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

- సొంతగూటికి చిలమత్తూరు సర్పంచ్ సంధ్య

చిలమత్తూరు: తనకు ఇష్టం లేకపోయినా బలవంతంగా టీడీపీ కండువా కప్పారని చిలమత్తూరు సర్పంచ్ సంధ్య అన్నారు. ఈ మేరకు ఆమె శనివారం టీడీపీ కండువా కప్పుకొని గంట వ్యవధిలోనే తిరిగి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నేత వేణురెడ్డి, ఎంపీపీ పురుషోత్తమరెడ్డి సమక్షంలో స్థానికపార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ తన అనుచరుల ద్వారా ప్రలోభ పెట్టారని సంచలన వాఖ్యలు చేశారు. తాను వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతానని, ఎమ్మెల్యే అభ్యర్థి టీఎస్ దీపిక విజయానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. వైఎస్సార్‌సీపీ మద్దతుతో గెలిచిన మరికొంత మంది ప్రజా ప్రతినిధులకు డబ్బు ఆశ చూపారని, ప్రజా ప్రతినిధులు పునరాలోచించాలని ఆమె కోరారు. సంధ్యతో పాటు అశ్వర్థప్ప, పలువురు వార్డు సభ్యులకు వేణురెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

చిలమత్తూరు మండలంలో టీడీపీకి గట్టి దెబ్బ పడింది. ఆ పార్టీ మండల మాజీ కన్వీనర్ బాబురెడ్డి శనివారం కల్లుకుంటలో ఎమ్మెల్యే అభ్యర్థి టీఎస్ దీపిక సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజలకు మంచి జరుగుతుందని నమ్మి పార్టీలో చేరినట్టు తెలిపారు. పలగలపల్లిలో 20 మంది టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. శానిగానిపల్లికి చెందిన జనసేన నేత అనిల్ వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పురుషోత్తమరెడ్డి,సర్పంచ్ జయశేఖర్‌రెడ్డి,అన్సర్ అహ్మద్,రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కంచుకోటను బద్దలు కొడదాం



సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు

హిందూపురం: ఎన్నికలకు నెల రోజుల సమయం ఉందని, అందరం సమష్టి కృషితో హిందూపురం టీడీపీ కంచుకోటను బద్దలు కొడదామని వైఎస్సార్‌సీపీ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గుడ్డంపల్లి వేణురెడ్డి అధ్యక్షతన మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధే హిందూపురంలో పార్టీ గెలుపునకు విజయస్త్రాలన్నారు. కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు ఎన్నికల్లో సమష్టి కృషితో ముందుకు సాగి, సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధిద్దామన్నారు. కంచుకోటను బద్దలు కొట్టి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఇచ్చిన మాటను నిజం చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి హిందూపురం వైఎస్సార్‌సీపీ గెలుపును బహుమతిగా అందజేస్తామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం ఉధృతం చేయండి



మడకశిరలోని పార్టీ కార్యాలయంలో సమావేశమైన వైఎస్సార్‌సీపీ నాయకులు

మడకశిర: నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేయాలని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి నర్సేగౌడ్ పార్టీ శ్రేణులకు సూచించారు. శనివారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులు శాంతమ్మ, ఈరలక్కప్ప తరపున ఎన్నికల ప్రచారంపై చర్చించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలోని 5 మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించి పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్, ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు, పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, డైరెక్టర్ రామక్రిష్ణ, వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, జేసీఎస్ కన్వీనర్ విక్రమ్, స్థానిక నాయకులు జయరాజ్, రాజేష్, లక్ష్మీనరసింహారెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయండి

మడకశిరరూరల్: సార్వత్రిక ఎన్నికల్లో మడకశిర అసెంబ్లీ అభ్యర్థి ఈరలక్కప్ప, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్ కోరారు. శుక్రవారం రాత్రి వారు టీడీపల్లిలో పర్యటించారు. మార్కెట్ యార్డు మాజీ చైర్‌పర్సన్ జయపద్మ, నాయకులు హనుమంతు, శాంతకుమార్‌తో పాటు పలువురు నాయకులను కలిసి పార్టీ విజయానికి సమష్టిగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామిరెడ్డి, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, సర్పంచ్ గీత, తాలుకా బీసీ సెల్ నాయకుడు తిమ్మప్ప, మండల ఎస్సీ సెల్ నేత జమ్మానిపల్లి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పేట వేంకటరమణస్వామికి ప్రత్యేక పూజలు



అలంకరణలో వేంకటరమణస్వామి

హిందూపురం: పట్టణంలోని ప్రముఖ పేట వేంకటరమణస్వామి ఆలయంలో శనివారం స్వామికి ప్రత్యే పూజలు జరిగాయి. ఉదయం మూలవిరాట్‌కు బంగారు అభరణాలు, విశేష పుష్పాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఉత్సవ మూర్తులు శ్రీదేవి భూదేవి సమేత వెంకట రమణస్వామిని పల్లకీలో విశేషంగా అలంకరించి మేళతాళాలతో ప్రాకారోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ భగీరథ నవీన్ చంద్ర, సభ్యులు రామ్మూర్తి, విజయ్ కుమార్, భారతి,నారాయణ స్వామి చంద్రమోహన్, సూర్యనారాయణ హనుమంతు,సుంకు మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం,అభివృద్ధి



మణేసముద్రంలో ప్రచారం సాగిస్తున్న టిఎస్.దీపిక, నాయకులు



కల్లుకుంటలో ప్రచార నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి టీఎస్ దీపిక

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక

హిందూపురం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో న ప్రజా సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టిఎస్.దీపిక అన్నారు. శనివారం మణేసముద్రంలో వైఎస్సార్‌సీపీ నేత చౌళూరు మధుమతిరెడ్డితోకలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న తన పాలనలో చేసిన మంచిని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలు ఇంటి ముంగిటకే తీసుకొచ్చారన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనతో పాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలన్నారు.

బాలకృష్ణకు గుణపాఠం చెప్పాలి..

హిందూపురం ప్రజలకు మేలు చేస్తానని చెప్పి అరచేతిలో వైకుంఠం చూపించి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి బాలకృష్ణ హైదరాబాద్‌కు పరిమితమయ్యారని దీపిక విమర్శించారు. ఇప్పుడు ఎన్నికలు రావడంతో మళ్లీ అలా వచ్చి చేతులూపి వెళ్లిపోతే చాలు హిందూపురం ప్రజలు గెలిపించేస్తారనే నిర్లక్ష్యం బాలకృష్ణలో కనిపిస్తోందన్నారు. ఇలాంటి నటులకు ప్రజలు సరైన గుణపాఠం నేర్పించే సమయం వచ్చిందన్నారు. ఒకసారి వైఎస్సార్‌సీపీని ఆదరిస్తే అభివృద్ధి, సంక్షేమం ఏలా ఉంటోందో చూపిస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దిలీప్ కుమార్, జేసీఎస్ కన్వీనర్ గిరి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మహేంద్రనాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు నక్కలపల్లి శ్రీరాంరెడ్డి, కొటిపి హనుమంతరెడ్డి, నాయకులు అంజన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, చలపతి, ప్రహ్లాద్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే ఫిరాయింపుల ప్రోత్సాహం

చిలమత్తూరు: టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణకు ఓటమి భయం పట్టుకునే పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీఎస్ దీపిక ధ్వజమెత్తారు. శనివారం ఆమె చాగలేరు, పలగలపల్లి పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎప్పుడైతే బాలకృష్ణ ఫిరాయింపులను ప్రోత్సహించారో అప్పుడే ఆయన ఓడిపోయాడని ప్రజలకు అర్థమైందన్నారు. రాబోయేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోనుందని తెలిపారు. మీ కుటుంబాలకు మంచి జరిగి ఉంటేనే ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మెన్ మహేంద్రరెడ్డి, సర్పంచ్‌లు బందేపల్లి శంకర్‌రెడ్డి,ఈడిగ తిరుమలేష్, లక్ష్మీపతిరెడ్డి, ఎంపీటీసీలు రాఘవేంద్రరెడ్డి, మండల మాజీ కన్వీనర్లు సదాశివరెడ్డి, మద్దిపి లక్ష్మీనారాయణ, సానె ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ దివాకర్‌రెడ్డి, నాయకులు అన్సర్ అహ్మద్, లక్ష్మీపతిరెడ్డి, అమరనాథరెడ్డి, సుబ్బిరెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి, హరి, షాకీర్, రమేష్, శంకర్‌రెడ్డి, చిన్నప్పయ్య, అశ్వర్థరెడ్డి, నాగభూషణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, శ్రీనాథ్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ:

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సుబ్బిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ వెంకటరామప్పను ఎమ్మెల్యే అభ్యర్థి టీఎస్ దీపిక పరామర్శించారు. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

నేడు ఎన్నికల ప్రచారం

అగళి: ఇరిగేపల్లి, మాధుడి గోళ్లహట్టి, ఆలూడి, కోమరేపల్లి, ఇనగులూరు పంచాయతీల్లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, ఎంపీపీ రేణుక తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మ హాజరవుతారన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

దేశ భద్రత బీజేపీతోనే సాధ్యం



మాట్లాడుతున్న జనార్ధనస్వామి

పావగడ: దేశ భద్రత బీజేపీతోనే సాధ్యమని చిత్రదుర్గం మాజీ ఎంపీ జనార్ధనస్వామి అన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పదేళ్లపాలనలో దేశం గణనీయంగా ఆర్థికాభివృద్ధి సాధించిందన్నారు. ఈ సారి పీఎంగా నరేంద్ర మోదీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. ప్రతి ఒక్కరూ బీజేపీ, జేడీఎస్ ఉమ్మడి అభ్యర్థి గోవింద కారజోళను గెలిపించాలని కోరారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప, నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో మెరిసిన ఎంజేపీ విద్యార్థినులు



లలిత(470) భవ్య(464) అక్షయ(446) సుష్మ(413) అనిత(968) నిఖిత(958)

చిలమత్తూరు: టేకులోడు క్రాస్‌లో గల మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో మెరిశారు. ఫస్టియర్‌లో 163 మందికిగాను 147 మంది, సెకండియర్‌లో 159 మందికిగాను 153 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్యామ్ భూపాల్‌రెడ్డి తెలిపారు. ఫస్టియర్‌లో బి . లలిత 457/470, సుష్మ 413(బైపీసీ), అక్షయ 446(ఎంఈసీ), భవ్య 464(సీఈసీ), సెకండియర్‌లో అనిత 968(ఎంపీసీ), నిఖిత 958(బైపీసీ) లీలావతి 909(ఎంఈసీ), త్రిష 924(సీఈసీ) మార్కులు సాధించారని వివరించారు.

అన్నదానం నిర్వహణకు విరాళం



కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న దాతలు

లేపాక్షి: లేపాక్షిలో వీరభద్రస్వామి ఆలయ సమీపంలోని అన్నదాన సత్రంలో ఆదివారం అన్నదానం నిర్వహించడానికి చిక్కబళాపురానికి చెందిన కెఎల్.నారాయణప్ప కుటుంబ సభ్యులు గంగాధర్, లక్ష్మీసుమిత్రమ్మ విరాళం అందించారు. ఈమేరకు శనివారం అన్నదాన కమిటీ సభ్యులకు రూ.25 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు.

17న కల్యాణోత్సవం

పెనుకొండ: పట్టణంలోని ఊరువాకిలి ఆంజనేయస్వామి ఆలయంలో ఈనెల 17న సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ పూజారులు బాబుస్వామి, పవన్‌కుమార్ శనివారం తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి ప్రత్యేక పూజలు, సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు కల్యాణోత్సవం జరుగుతుందన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

గర్భిణులకు వైద్యపరీక్షలు

లేపాక్షి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యాధికారులు గర్భిణులకు ఆరోగ్యసూత్రాలు తెలియజేశారు. అనంతరం 75 మంది గర్భిణులకు కరణం రమామణి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజనవసతి కల్పించారు.

సీఎం జగన్‌పై రాయితో దాడి పిరికిపందల చర్య

రొళ్ల: విజయవాడ సింగ్‌నగర్‌లో మేమంతా సిద్ధం బస్సు యాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేయడం పిరికిపందల చర్య అని మడకశిర అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ బి.అనంతరాజు తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా ఆయన సాక్షితో మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌కు రోజురోజు వస్తున్న ప్రజాభిమాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడ్డాయని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సరికాదన్నారు. ఎంత మంది కలిసి వచ్చిన కూడా సీఎం జగన్‌కు ప్రజల మద్దతు ఉందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు ప్రజలు సమాధి కట్టడం తప్పదని గుర్తు చేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రాభివృద్ధి

పావగడ: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందిందని స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేశ్ అన్నారు. స్థానిక ఎస్ఎస్‌కే రంగ మందిరంలో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం సిద్ధరామయ్య 5 గ్యారెంటీ పథకాలను అమలు చేసి మాట తప్పని సీఎం గా నిలిచాడన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బీఎన్ చంద్రప్పను గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. ఎంపీ అభ్యర్థి చంద్రప్ప మాట్లాడుతూ పావగడ అభివృద్ధికి ఎంతో కృషి చేశానన్నారు.